30 YEARS LVPEI So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...

జనవరి 2018

## ఇకపై రిజ్వానా కుటుంబానికి భారం కాదు





పెళ్లి అయి, త్వరగా గర్భం ధరించడంవలన వచ్చిన సమస్యలతో చూపు కోల్పోయినప్పటికి ఎస్ కె రిజ్వానా బేగం వయస్సు 16 సంవత్సరాలు. భర్త వదిలేస్తే ఆమె తన పుట్టింటికి తిరిగివచ్చింది. ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాలోని ఆమె గ్రామం కన్నూరులో ఎల్విపిఇఐ నిర్వహించిన ఒక సామాజిక పునరావాస కార్యక్రమంలో ఆమె శారీరక, సామాజిక మరియు ఆర్థిక పునరావాస ప్రయాణం ప్రారంభమయింది. ఫీల్డ్ సర్వీస్ అధికారి పి ఆదిలక్ష్మి నిరంతర ప్రయత్నాల ఫలితంగా చలనం మరియు దిశానిర్దేశం, బ్రెయిలీ, డబ్బు గుర్తించడం మరియు ఇంటి నిర్వహణలలో ఆమె శిక్షణకు రిజ్వానా తల్లిదండ్రులు ఎట్టకేలకు అంగీకరించారు. తరువాత 10వ తరగతి పరీక్ష పాసయిన ఆమె ప్రస్తుతం ఎల్విపిఇఐ విజయవాడ ప్రాంగణంలో దృష్టి మాంద్యం మరియు సహాయక పరికరాలను ఉపయోగించడంలో శిక్షణ పొందుతున్నది, విజయవాడలోని ఆంధ్ర లయోలా కాలేజ్‌లో చేరింది. తన చదువు పూర్తిచేసి, ఉద్యోగం సంపాదించుకుని, తన కుటుంబానికి మద్దతునివ్వాలని ఆమె దృఢసంకల్పంతో ఉన్నది.




ఎల్విపిఇఐలోని నా అనుభవం నిజంగా నా కళ్ళు తెరిపించింది! నా శుక్ల శస్త్రచికిత్స తరువాత తీవ్రమైన కార్నియా హాని వలన నా కుడికంటి చూపుపోయినప్పుడుకాని మన కళ్ళు ఎంత ముఖ్యమో నేను తెలుసుకోలేకపోయాను. నా స్వస్థలంలో శస్త్రచికిత్సల శృంఖల మరియు డాక్టర్ల ప్రయత్నాల తరువాత కూడా నా చూపు తిరిగిరాలేదు. మెట్లు ఎక్కడం లేదా స్వతంత్రంగా నడిచివెళ్ళడం కూడా ఒక పెద్ద సవాలుగా నిలిచింది. మా డాక్టరు సూచనమేరకు నేను నా భర్తతో కలిసి ఎల్విపిఇఐకి వచ్చాను. సెక్యూరిటీ సిబ్బందినుంచి రోగి సంరక్షణా సిబ్బంది మరియు డాక్టర్లవరకూ, ప్రతివారూ ఎంతో మర్యాదపూర్వకంగా ఉంటూ, మేము విదేశంలో ఉన్నామనే భావన కలగకుండా చూసుకున్నారు. డా మురళీధర్ రామప్ప 'మీరు ఆందోళన పడకండి. మేము జాగ్రత్తగా చూసుకుంటాము' అన్న హామీనిచ్చే మాటలతో నా భయాలూ, ఆదుర్దా సద్దుమణిగాయి. నిజంగానే ఆయన జాగ్రత్తగా చూసుకున్నారు! శస్త్రచికిత్స తరువాత నా కుడికంటిలో అవసరమైనమేరకు చూపు తిరిగివచ్చింది. మళ్ళీ వస్తువులను స్పష్టంగా చూడగలగడం ఎంతో బాగా అనిపిస్తోంది.

**మౌరీన్ ఛిసెంగా**
మలావీ, ఆఫ్రికా

(శ్రీమతి ఛిసెంగాకు ప్రత్యేక కార్నియా మార్పిడితో కూడిన యాంటీరియర్ సెగ్మెంట్ రీకన్‌స్ట్రక్షన్ చేసారు. దీని ఫలితంగా ఆమె దృష్టిలో గణనీయమైన మెరుగుదల మరియు కంటిలో అసౌకర్యం తగ్గడం జరిగింది.)

ప్రియమైన డా ఎల్ శ్రీనివాస వరదరాజన్,

నా మూడవ సంవత్సర ప్రాజెక్టులో మీరిచ్చిన మార్గదర్శకత్వానికి నా కృతజ్ఞతలు తెలియజేసుకోదలుచుకున్నాను. ప్రస్తుతం నేను జిఎంఆర్‌వి ప్రాంగణంలో పనిచేస్తున్నాను. నన్ను యాంబ్లియోపియాపై ప్రెజెంటేషన్ చెయ్యమని చెప్పారు. ప్రేక్షకులు అడిగిన ప్రతి ప్రశ్నకూ నేను సమాధానం చెప్పి, చర్చించగలిగానని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాను. నా ప్రెజెంటేషన్‌ను అందరితో పంచుకొమ్మని అడిగారు (ఇది ఎంతో గొప్ప విషయమని నేను అనుకుంటున్నాను). ఈ రోజు నాకు లభించిన ప్రశంసలు కేవలం మీవలననే! ఎందుకంటే, నా మూడవ సంవత్సర ప్రాజెక్టులో మీరు నాకు మార్గదర్శకత్వం చేసారు. కేవలం సైద్ధాంతికంగానే కాకుండా నా వ్యక్తిత్వం, ప్రదర్శనా నైపుణ్యాలు, వాక్యాలు, ఉచ్ఛారణ, వ్యాకరణాలలో కూడా ఆత్మవిశ్వాసాన్ని కలిగించారు. మాపై మీరు వెచ్చించిన సమయానికి, అవసరమైనప్పుడల్లా సరిచేసినందుకు ధన్యవాదాలు.

**నీహారిక జెల్లా**

(ఎల్విపిఇఐ బాష్ అండ్ లోంబ్ స్కూల్ ఆఫ్ ఆప్టోమెట్రీలోని ట్రెయినీలలో ఒకరు. ప్రస్తుతం ఆమె సంస్థ విజయవాడ ప్రాంగణంలో తన ఇంటర్న్‌షిప్ చేస్తున్నది. డా వరదరాజన్ ఎల్విపిఇఐలో శాస్త్రవేత్త)